# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పిండి వెంకటేష్ మాట్లాడుతూ డాక్టర్ శాంప్రసాద్ ముఖర్జీ అంత్యోదయ ఆలంబన స్ఫూర్తితో పండిత్ దీన్ దయాల్ ఏకాత్మ మానవతావాదం అటల్ జి అద్వానీ ద్వయంతో విస్తృతమైన పార్టీ విస్తరణ జరిగిందన్నారు తిరుగులేని భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ హయాంలో వివాదాలకు దారి తీసిన ఆర్టికల్ 370 రద్దు అయోధ్య శ్రీరామ మందిరా నిర్మాణం సిఏఏ అమలు వంటి వాటిని అలవోకగా చేశారన్నారు ఎదురులేని అమీషా చాణక్యంతో ఎదురులేని నడ్డా సారథ్యంలో భారత దేశంలో 2014 సార్వత్రిక ఎన్నికల్లో కమల వికాసం ఖాయమన్నారు పెల్లి నుంచి ఢిల్లీ దాకా సామాన్యుడిదే సింహాసనం తెలంగాణలో ప్రత్యామ్నాయ అధికార మార్పే లక్ష్యంగా తపించే ప్రతి ఒక్కరికి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఇట్యాల నవీన్ కుమార్ బిజెపి సీనియర్ నాయకులు ఇందూరి సత్యం పిసరి నర్సయ్య కస్తూరి లక్ష్మీనారాయణ చిరుముల ధనంజై తిరుమల వాసు కౌన్సిలర్లు మాడవేణి నరేష్ పిండం గణేష్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావు జక్కుల జగదీశ్వర్ ఆకుల రంజిత్ ఎర్ర రాజేందర్ కంఠం ఉదయ్ పుద్దేటి రాజేందర్ వోల్లోజి గణేష్ తోట రాజేశం చెట్లపల్లి ఓం ప్రకాష్ మమతా సాగిడ మహేష్ కంఠం శ్రీనివాస్ దుర్గాప్రసాద్ చాంద్ పాషా భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంద్ర వెంకటేష్ దమ్మ సంతోష్ థామ శ్రావణ్ ముల్క మణిదీప్ చిట్యాల రాజేందర్ ఇట్యాల ప్రసాద్ ఎల్లా ప్రణయ్ దేశవేని రవి సిరికొండ నరేష్ శనిగరపు రాకేష్ ఇల్లుటపు నాగేంద్ర కంఠం రమణ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

జగిత్యాల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులను శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది మాకునూరి హన్మంతరావు మృతి చెందారు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణానికి చేరుకొని హౌసింగ్ బోర్డ్ లోని ఆయన నివాసంకు చేరుకుని హన్మంతరావు చిత్రపటానికి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో కల్వకుంట్ల తారక రామారావు తో పాటు టెస్కాబ్ ఛైర్మన్ రవిందర్ రావు జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత మాజీ లైబ్రరీ ఛైర్మెన్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు



పాల్గొన్నారు

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జెండా ఎగరవేసి మిఠాయిలను పంపిణీ చేశారు అనంతరం బిజెపి సీనియర్ నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అవినీతి రహిత సమాజం కోసం పాటుపడుతుందన్నారు ఒకే దేశం ఒకే చట్టం ఒకే న్యాయం అనేది సిద్ధాంతాలతో పనిచేస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అంత్యోదయ అవలంబన దీం దయాలు ఉపాధ్యాయ ఏకాత్మత మానవతావాదమును అనుసరించి దేశం కోసం ధర్మం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు పార్టీని స్థాపించి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన వాజ్పేయి ఆధ్వర్యంలో సేవలను కొనియాడారు



ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీగా బిజెపి ఎదగడానికి స్వాగతించారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధించి మూడవసారి ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా బూతు స్థాయి నుండి ఇప్పటినుండి ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు ఈ కార్యక్రమంలో కాస్మోజీ ప్రతాప్ గాంధారి శ్రీనివాస్ దొమ్మటి గంగా నర్సయ్య గౌడ్ అల్లోటు సాయికిరణ్ కిషోర్ దొమ్మటి అశోక్ గౌడ్ రాహుల్ దొమ్మటి దేవేందర్ కాసూరి ప్రణయ్ ప్రశాంత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ ప్రస్తుత కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి...

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి బ్రదర్స్**



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు రేంజర్ల నర్సయ్య మాజీ కౌన్సిలర్ ప్రస్తుత కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు మసాపూర్ వెంకటేశ్వర్ రావు తుపాకుల భాజన్న మ్యాకల నర్సయ్య దండవేని వెంకట్ చెట్లపల్లి రంజిత్ కస్తూరి రమేష్ తోడేటి శంకర్ చిలువేరి విజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన నబీ పాషా బతుకుదెరువు కోసం సౌదీ వెళ్లిన నబీ పాషా సౌదీలో ప్రమాదవశాత్తు మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ చేపూరి కృష్ణారెడ్డి పడాల లచ్చన్న గడ్డం మల్లారెడ్డి నర్సారెడ్డి రాజేష్ దేవా రెడ్డి అభి తదితరులు పాల్గొన్నారు

# బాక్స్ క్రికెట్ సెంటర్ ను ప్రారంభించిన మేయర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి 12వ డివిజన్ గాయత్రి గార్డెన్స్ లో గాయత్రి గార్డెన్స్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసుకున్న బాక్స్ క్రికెట్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపి కాలనీ మహిళలతో క్రికెట్ ఆడారు. కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని మేయర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి సాయి ముదిరాజ్,12వ డివిజన్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 44వ వ్యవస్థాపక దినోత్సవం



రాజంపేట, ఏప్రిల్ 6(ఎ.ఎం.ఎస్): రాజంపేట లోని పాత బస్టాండ్ పూల మార్కెట్ కూడలి లో బిజెపి 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం బిజెపి జెండాను ఎగరవేసి స్థానిక కార్యకర్తలు ప్రజలతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఒకనాడు రెండు సీట్లతో ప్రారంభమై నేడు 303 సీట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు.

# మహిళల రక్షణ కొరకు షీ టీం పనిచేస్తుంది నారాయణపేట ఏఎస్ఐ శ్రీదేవి

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 06( వుదయం ప్రతినిధి): మహిళల రక్షణ కొరకు షీ టీం పనిచేస్తుందని నారాయణపేట ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పలు సామాజిక అంశాలపై బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళల అక్రమ రవాణా, అమ్మాయిలను వేదించడం, బాలకార్మిక వ్యవస్థ, మూఢనమ్మకాలు మొదలగు వాటి పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవీ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. స్కూల్లో,



కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బల రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఈనెల 13న కరీంనగర్లో గ్రాండ్ అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్. కరీంనగర్ విద్యార్థులు ఈసదవకాశాన్ని వినియోగించుకోండి. జియో ష్టై సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ముకర్రం మహమ్మద్




కరీంనగర్, ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): ఆకాశమే హద్దుగా విదేశాల్లో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించి డాక్టర్ కావాలని కోరుకునే ఔత్సాహిక విద్యార్థులకు జియో7 ష్టై సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 13న కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ కన్వెన్షన్ 3లో "అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్" సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు జియో7 ష్టై మేనేజింగ్ డైరెక్టర్ ముకర్రం మహమ్మద్ తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖరం మహమ్మద్ ఈ సెమినార్ కు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. యూఎస్, యూకే, కెనడా, జార్జియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలోలోని ప్రముఖ పేరొందిన యూనివర్సిటీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ సెమినార్ కు హాజరవుతున్నారని చెప్పారు. కరీంనగర్ చరిత్రలో విదేశీ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు నేరుగా ఇలాంటి సెమినార్ కు రావడం మొదటిసారని పేర్కొన్నారు. విద్యార్థులకు సెమినార్ కాగానే స్పాట్ అడ్మిషన్ సౌకర్యం ఉంటుందని, అంతర్జాతీయ స్కాలర్షిప్స్ నాలుగు లక్షల వరకు, తెలంగాణ ప్రభుత్వ విదేశీ విద్య స్కాలర్షిప్ 20 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ఎంబిబిఎస్ చదవాలనుకునే విద్యార్థులు జార్జియాలోని ప్రముఖ ప్రభుత్వ యూనివర్సిటీ "ఎస్ఈయు" ప్రతినిధులు హాజరవుతున్నారని చెప్పారు. ఇందులో నీట్ ఉత్తీర్ణులు అయిన వారు, నీట్ ఉత్తీర్ణులు కాని వారికి ఎంబీబీఎస్ లో అడ్మిషన్ దొరుకుతుందన్నారు. ఎంబిబిఎస్ చదివే విద్యార్థులకు జార్జియా దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలో ఒక ఏడాదికి రూ.4.50 లక్షలు మాత్రమే ఉందని, ఇంటర్ లో 82% పైగా ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం పాటు ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంటుందని, ఈ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు 15వందల యుఎస్ డాలర్ల మెడికల్ కిట్ లేదా ల్యాప్ టాప్ ఉచితంగా అందిస్తున్నామన్నారు.

కెనడా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కు సంబంధించి, కెనడాలోని ప్రముఖ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధి బృందం వస్తుందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాలనే తపన కలిగిన విద్యార్థులు ఈ సెమినార్ కు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కు హాజరయ్యే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని పూర్తిగా ఉచితమని చెప్పారు. మరిన్ని వివరాలకు ముకరం మహమ్మద్ 8818810711 కు సంప్రదించాలని కోరారు.

# వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ ను సంప్రదించండి

**- సీనియర్ సివిల్ జడ్జి, సురేష్**



మహబూబాబాద్, ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి ) : ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కురవి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. రోగం వచ్చిన తరువాత చికిత్స తీసుకోవడం కంటే, రోగం రాకముందే లక్షణాలు కన్పించినప్పుడే ముందస్తుగా చికిత్స తీసుకోవడం వలన ఖర్చు మరియు శ్రమ తగ్గుతుందని, అలాంటి జాగ్రత్త చర్యల వలన ఎన్నో మెరుగైన ఫలితాలు ఉంటాయని, వేసవికాలం వచ్చిందని ఎండలో తిరగడం వలన వడదెబ్బ తగిలి ప్రజలు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని వడదెబ్బ తలిగి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని అందువల్ల అత్యవసర పరిస్థితుల్లో తప్ప అనవసరంగా ఎండలో తిరిగి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని ఎండ లేని సమయంలో పనిచేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఏదైనా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని తద్వారా మనం వడదెబ్బ నుండి రక్షణ పొందవచ్చు అని తెలియజేశారు. చట్టాలపట్ల అవగాహన ఉంటే తప్పు జరుకముందే మనం జాగ్రత్త పడవచ్చని, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చట్టం దృష్టిలో అందరూ సమానమని, చట్టాన్ని ఉల్లంగిస్తే శిక్షలు తప్పవని, ఈరోజు కురవి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ జడ్జి చెప్పారు. మోటారు వాహనాల చట్టం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్ తీసుకోవాలని హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మన వాహనాన్ని ఇతరులకు ఇస్తే వారు ఆక్సిడెంట్ చేసినప్పటికీ వెహికిల్ యజమానిగా మీరుకూడా శిక్షకు గురి కావాల్సి వస్తుందని తెలియజేసారు. ఆటోలో వెళ్లినప్పుడు డ్రైవర్ తో పాటు నలుగురు మాత్రమే ప్రయాణించాలని అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని అనుకోని ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ కవరేజ్ రాదని మీరు మీ కుటుంబ సభ్యుల వీధిన పడతారని తెలియజేశారు. పొక్సో చట్టం గురించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆడపిల్లలు మరియు ప్రత్యేకంగా స్త్రీల పైన అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని తెలియని వారి పట్ల ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా జడ్జి తెలియజేశారు. మెయింటెనెన్స్ చట్టం గురించి వివరిస్తూ ఈ రోజుల్లో చాలామంది కనిపెంచిన తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ వారిని వదిలేస్తున్నారు అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే 125 సిఆర్పిసి క్రింద భరణం కోరే హక్కు ఉంటుందని తెలియజేశారు. ఉచిత న్యాయ సహాయం గురించి జడ్జి వివరిస్తూ ఎవరైనా బాధితులు తమ తమ ఆర్థికలేమి కారణాల వలన న్యాయాన్ని పొందలేక పోయినట్లయితే, న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయాన్ని పొందలేకపోయినట్లయితే వారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయవాదిని నియమించుకుని న్యాయాన్ని పొందవచ్చు. అదేవిధంగా ప్రిలిటిగేషన్ కేసుల ద్వారా కూడా న్యాయాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రధాన వక్తగా పాల్గొన్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆరోగ్యం అనేది కొనుక్కుంటే వచ్చేది కాదని, మంచి ఆలోచనలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, 100 కోట్ల రూపాయలు ఉన్న కూడా ఒక రక్తపు చుక్కలు తయారు చేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే మనిషి బతుకుతాడని, భౌతిక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమని, దానికోసం యోగ, ఆధ్యాత్మికత, సేవా గుణాలను పెంపొందించుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు నిలబడి కలబడాలని, తాత్కాలికమైన సమస్యల కోసం శాశ్వతమైన జీవితానికి చరమాంకంపాడోద్దని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విరాజిత మాట్లాడుతూ ఏ సమయంలో ఏ ఆపద వచ్చినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గోపి, కోర్ట్ కానిస్టేబుల్ లింగయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు .

# ఎంఈఓ కి వినతి పత్రం సమర్పణ




కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) అఖిలభారత విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా నగర కార్యదర్శి మాడవేణి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం వేసవికాలం దృష్ట్యా ఒంటిపూట బడులు నిర్వహించాలని జీవో జారీ చేసినప్పటికీ కొన్ని ప్రైవేటు పాఠశాలలు వారి లాభార్జన ధ్యేయంగా రెండు పూటలా పాఠశాల నిర్వహించడం వలన విద్యార్థులు వేసవి వేడికి అల్లాడుతూ పలు రకాల రుగ్మతలకు గురై అనారోగ్యానికి గురయ్యే అవకాశముందని దానివల్ల విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విద్యాశాఖ నిబంధనలను పట్టించుకోని పాఠశాలలను పరిశీలించి వాటిపై తమ చర్యలు తీసుకొని హెచ్చరించాలని వాటిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు రంజిత్ రాఘవేంద్ర మణికుమార్ మణిదీప్ పవన్ లక్ష్మణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి వెండి కిరీటం కానుక



తిరుపతి, ఏప్రిల్ 6(ఎ.ఎం.ఎస్): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీసుందరరాజస్వామివారికి అబుదాబికి చెందిన చల్లా రాజశేఖర్ వెండి కిరీటం, హస్తాలను కానుకగా అందజేశారు. సుమారు రూ. 55 వేలు విలువ కలిగిన వాటిని దాత కుటుంబ సభ్యులు ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి, వీఐ ప్రతాప్, అర్చకులు బాబుస్వామికి అందించారు.

## ఆర్ట్స్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్: విద్యార్థుల రిక్రూట్మెంట్!



హనుమకొండ, ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి): హన్మకొండలోని సుబేదారిలోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ జరిగింది. 70 మంది విద్యార్థులు హైదరాబాద్ ఆధారిత యం. ఎస్. యన్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్లేస్మెంట్ పొందారని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ ఎంపికకు ముందు ప్రీ-ప్లేస్మెంట్ టాక్, రాత పరీక్ష ,గ్రూప్ డిస్కషన్ రౌండ్లు జరిగాయి. మొత్తం 70 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు, వీరిలో 8మంది బీఎస్సీ (రసాయన శాస్త్రం విద్యార్థులు, 4 మంది ఎమ్మెస్సీ (అనలిటికల్) విద్యార్థులు మరియు 10మంది ఎమ్మెస్సీ (ఆర్గానిక్) విద్యార్థులు ఉద్యోగాలకు అధికారికంగా ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఇంటర్న్ షిప్ అందించనున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. వారికి ఇంటర్న్షిప్ సమయంలో రూ.2. ఓ ఎల్ పి ఏ జీతం , అది పూర్తయిన తర్వాత సంవత్సరానికి రూ. 2.1 లక్షల జీతం నుండి 2.5 లక్షల జీతం వరకు ఇవ్వబడుతుంది. కళాశాల ప్రిన్సిపాల్ యస్ జ్యోతి పేర్కొన్నారు. యూనివర్శిటీ విద్యార్థులు ప్లేస్మెంట్ సెల్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ప్లేస్మెంట్ సెల్ డేరెక్టర్ కిరణ్ కుమార్ బొల్లం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాము ఎంచుకున్న రంగంలో అనుభవాన్ని పొందేందుకు , వారి భవిష్యత్ వృత్తికి కీలక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇంటర్న్షిప్ ఒక విలువైన అవకాశం, ఇది అకడమిక్ లెర్నింగ్ , రియల్ వరల్డ్ అప్లికేషన్ మధ్య అంతరాన్ని తగ్గించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను యూనివర్శిటీ ప్లేస్మెంట్ డైరెక్టర్లు కిరణ్ కుమార్ బొల్లం, రమణబాబు, రెహమాన్, శ్రీదేవి ,అధ్యాపకులు వారిని అభినందించారు.

## ఎన్సిసి అధికారిగా గౌతం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ నాయక్ కు ఆర్మీ ర్యాంక్



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యన్ సి సి అధికారిగా గౌరవ ర్యాంకు కేటాయించినట్లు కరెస్పాండెంట్ ఎంఏ గఫార్ శనివారం తెలిపారు కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల కు చెందిన గూగులావత్ విజయ్ నాయక్ ఫిజికల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ అదనపు బాధ్యతగా 2023 నుండి ఇప్పటివరకు పాఠశాలలోని యన్ సి సి యూనిట్ నిర్వహణకు శిక్షణ ఆఫీసర్ గా ఉంటూ విద్యార్థులకు శిక్షణ అందజేశారు ఇందులో భాగంగా శాశ్వత అసోసియేట్ యన్ సి సి అధికారిగా నియామకం కోసం జనవరి 28 2024 వరకు మహారాష్ట్రలోని నాగపూర్ వద్ద గల సైనిక శిబిరం యన్ సి సి బెటాలియన్ కమాండ్ ఆఫీసర్గ గా కల్నల్ డానియన్ లార్జం సుబేదార్ మేనేజర్ సాగర్ సించే గౌరవ ర్యాంకు కేటాయించినట్లు తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రెసిడెంట్ ఎంఏ టీజర్ కరస్పాండెంట్ ఎంఏ గఫార్ జాయింట్ సెక్రటరీ ఎంఏ అఫ్రోజ్ పాఠశాల ప్రిన్సిపాల్ గోపి మారాసి క్రిస్టియన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

## డోన్‌ను కర్నూలులో కలిపే బాధ్యత నాదే




డోన్, ఏప్రిల్ 6(ఎ.ఎం.ఎస్): నంద్యాల జిల్లాలో ఉన్న డోన్ ప్రాంతాన్ని కర్నూలులో కలిపే బాధ్యత తనదేనని డోన్ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రజలు నంద్యాల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని, కర్నూలులో కలిపితే అన్నివిధాలుగా మేలు జరుగుతుందన్నారు. డోన్ మండలంలోని గుండాల, కొట్రాయి, కొత్తబురుజు, నక్కలవాగుపల్లె, కొత్తకోట గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు.

# మానవ హితం రమజాన్ ఆశయం



కరీంనగర్, ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): మానవ హితం.. రమజాన్ ఆశయమని, సమాజంలో అందరూ ఒకేలా ఉండరు. ఒకే చేతికున్న ఐదేళ్ళు సమానంగా లేనట్లే, మానవజాతికి చెందిన మనుషులంతా ఒకేలా ఉండరని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ కొందరు సంపన్నులు కొందరు నిరుపేదలు, కొందరు విద్యావంతులు, కొందరు 'నిరక్షరాస్యులు, కొందరు దాతృస్వభా వులు, కొందరు పిసినారులు, కొందరు బుద్ధిమంతులు, కొందరు బుద్ధిహీ నులు, కొందరు అమీర్లు, కొందరు గరీబులు. ఇదేవిధంగా కొందరు సమఉజ్జీలు కూడా ఉంటారు. అందరినీ దేవుడు పరీక్షిస్తున్నాడు. ఒకరోజు అందరినీ సమావేశ పరిచి లెక్కతీసుకుంటాడు. ఎవరికి ఏస్థితి ప్రాప్తమైనా,వారుఅదే స్థితిలో పరీక్షించబడు తున్నారు. ఇదేవిధంగా దైవం వారికి బాధ్యతలు కూడా పంచాడు. విధులనూ నిర్ణయిం చాడు. అందులోభాగంగానే సదఖా, ఫిత్రా, ఖైరాత్, జకాత్ లాంటి వివిధ రూపాల్లో సమాజంలోని పేదసాదల చేయూతకు ఏర్పాట్లుచేశాడు. సమాజంలో అందరూ నిండుసంతోషంతో జీవితం గడపాలంటే, ఏదోఒకరూపంలో అలాంటివారిని ఆదుకోవాలన్న బలమైన ఆలోచన మనసులో జనిస్తుంది. అందుకే రమజాన్ నెలలో ఫిత్రాలు చెల్లిస్తారు. జకాత్ ఇస్తారు. రమజాన్ నెల చివరిరోజుల్లో పండుగనమాజుకు ముందు కుటుంబసభ్యులందరి తరపున ఒకనిర్ణీత కొలతలో ధాన్యంగాని, రొక్కంగాని చెల్లించడాన్ని చిత్రాలని, సంవత్సరాని కొకసారి తమనిల్వ ఆదాయంలోనుండి నూటికి రెండున్నర శాతం చొప్పున తీసి మానవ హితంకోసం ఖర్చుచేయడాన్ని జకాత్ అనీ అంటారు. సమాజంలో అందరూ సుఖసంతోషాలతో జీవితం గడపాలన్నది. ఈఫిత్రా, జకాత్ , సదఖ, ఖైరాత్ తదితర దానాల అసలు ఉద్దేశ్యం. రమజాన్ మాసంలో సత్కార్యాల పుణ్యఫలం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుంది కనుక ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఒక్కోసత్కార్యానికి 70 నుండి 700 వందల రెట్లవరకు పుణ్యఫలం లభిస్తుంది. అంతేకాదు, మనసులోని ఆర్తి, చిత్తశుద్ధినిబట్టి ఈ పుణ్యఫలం అసంఖ్యంగా పెరిగిపొయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఎందుకంటే దైవం బాహ్య ఆచరణలను అంతగా పట్టించుకో డు. అంతరంగంలోని ఆర్తిని, చిత్తశుద్ధిని మాత్రమే ఆయనచూస్తాడు. అందుకని దేవుడు మనకు కల్పించిన అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటూ, సమాజంలోని సాటి మానవ సమూహం పట్ల, ముఖ్యంగా పేదసాదలు, బలహీన వర్గాల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అదే రమజాన్ చెబుతున్నపాఠం. ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్అధ్యక్షుడు మజ్లీస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్.. ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్.

## ప్రగతినగర్ లో అట్టహాసంగా "అనూ జువెల్లర్స్" ప్రారంభం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6,(వుదయం ప్రతినిధి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "అనూ జ్యువెల్లర్స్" ను స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మట్లాడుతూ ఐదున్నర దశాబ్దాలుగా అందరి మన్ననలను పొందుతూ వస్త్ర ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న అనుటెన్స్ నేడు అనూ జ్యువెల్లర్స్ పేరుతో బంగారు, వెండి ఆభరణాల రంగంలోకి అడుగు పెట్టిన అనధి కాలంలోనే 3వ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ బాలాజీ నాయక్, డివిజన్ అధ్యక్షులు స్టాలిన్ రెడ్డి, జశ్వంత్, సతీష్ రెడ్డి, ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు సాంబశివరెడ్డి, బొబ్బ శ్రీను, సాయికుమార్, వైఎస్, కొండారెడ్డి, యాదగిరి, అజయ్ చౌదరి, మహిళా అధ్యక్షురాలు అర్పిత, నాయకురాలు ఉప్పు శిల్ప, అనూ జ్యువెల్లర్స్ యాజమాన్యం పివిఎన్ రామకృష్ణ, పి.శ్రీనివాస్, పి.నాగేశ్వర్ రావు, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో వార్షికోత్సవ వేడుకలు



కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో 3వ అంగన్వాడి సెంటర్ లో వార్షికోత్సవ దినోత్సవ నిర్వహించారు ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే కాలేశ్వరి ఆయా పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట రెండో వార్డ్ లో భారతీయ జనతా పార్టీ ఆవిష్కరణ దినోత్సవం.

- నర్సంపేట బిజెపి రెండవ వార్డ్ కౌన్సిలర్ జుర్రు యాదవ్.



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 6: నర్సంపేట రెండో వార్డులోని కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశాల మేరకు నర్సంపేటనియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి సూచన మేరకు టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించినారు. తదనంతరం రెండో వార్డు కమలాపురంలో బిజెపి జెండా ఎగరేసి బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో మల్యాల వినయ్ కుమార్ గుప్తా, బూత్ అధ్యక్షులు గణే సోమన్న, పైసా ప్రశాంత్, సీనియర్ నాయకులు, నల్లపు సోమన్న, ఎశ బోయిన రాజేష్, గాడుదుల కుమార్, శైలేంద్ర, రాజు, కదిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో కొండేటి శ్రీధర్



వర్ధన్నపేట ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ ఆలంబనగా క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష, అంకితభావానికి ప్రతిరూపమై. దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నీమఘ్నమై... ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన, భారతీయ జనతా పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పట్టణ పూర్వ అధ్యక్షులు కొండేటి సత్యం ఆధ్వర్యంలో వారి స్వంత 203వ బూత్ లో నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరై మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు,నాయకులు నారెల్లి కుమార్ ,జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఐత రవి ,పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్ ,పట్టణ ఉపాధ్యక్షులు గిరిప్రసాద్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ డ్రైవర్లతో ప్రవేట్ ఆసుపత్రుల అక్రమ దందా కమీషన్ల ఒప్పందంతో వైద్యం అందక మహిళ మృతి




కరీనగర్, ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బోనగిరి మహేందర్,ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ లు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో తోకల సాగర్ అంబులన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల మంచిర్యాల కి చెందిన మ్యాదరి సింధుజ ను హాస్పిటల్ తీసుకురావడంలో అలసత్వం వహించినందువల్ల ఆమె బ్రెయిన్ డెడ్ అయి మరణించింది అని వారు ఆరోపించారు.సాగర్ అనే వ్యక్తిఒక అంబులెన్స్ కొనుక్కొని దానిలో రోగులను వివిధ హాస్పిటల్ కు తరలిస్తూ జీవనం గడిపే వాడు. అలా చేయడం వలన వచ్చు ఆదాయం సరిపోవడంలేదని విలాసమంతమైన జీవితానికి సరిపోకపోవడంతో ఎలాగైనా తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురాశతో ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చు అమాయక ప్రజలను, రోగులను తన అంబులెన్స్ ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం తనకి కమిషన్లు ఇచ్చే ఆస్పత్రి కి తరలిస్తే డబ్బులు సులభంగా సంపాదించవచ్చని భావించి కరీంనగర్ లోని అకిరా హాస్పిటల్ యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ ఒప్పందం ప్రకారం గత సంవత్సర కాలంగా అమాయక ప్రజలను మభ్యపెట్టి అట్టి ఆస్పత్రికి తీసుకెళ్లగా తనకి ఒక పేషెంట్ చొప్పున కమిషన్ 25% నుండి 30% ఇచ్చేవారు. ఇదే క్రమం లో తేది: 29.03.24 నాడు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో ఆక్సిడెంట్ అయి అడ్మిట్ అయిన మ్యాదరి సింధుజ,వయస్సుబీ 35 సంబీలు అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కొరకు ప్రైవేట్ హాస్పిటల్ తీసుకు వెళ్ళమని సలహా ఇవ్వగా బాదితురాలి కుటుంబ సభ్యులు అంబులెన్స్ టి ఎస్ 02యూ డి480 ను సంప్రదించిగా, బాదితురాలి కుటుంబ సభ్యులు నిర్ణయానికి వ్యతిరేకంగా మంచిర్యాలలోని వసుధ హాస్పిటల్ కు తీసుకెళ్ళి అక్కడ పరిస్థితి విషమించడంతో పేషంట్ బంధువులు కరీంనగర్ లోని కెల్విన్ హాస్పిటల్ కు తీసుకెళ్ళమని చెప్పగా మరలా వారి మాటను లెక్కచేయకుండా ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకున్న అఖీరా హాస్పిటల్ కు తీసుకెళ్లాడు అక్కడ కొంత సమయం గడిచిపోయింది. ఆ హాస్పిటల్ లో వసతులు మరియు డాక్టర్స్ లేరని తెలిసినప్పటికీ సరైన వైద్యం అందకపోతే పేషంటు చనిపోతుందన్న విషయం తెలిసి కూడా కేవలం తన కమిషన్ కొరకు వారిని అక్కడ 20-40 నిమిషాల పాటు అట్టి హాస్పిటల్ లో కాలాయాపన చేయించి చివరగా వారి మొదటి నిర్ణయం ప్రకారం కెల్విన్ హాస్పిటల్ అయితే అక్కడ చేర్పించిన తర్వాత కొద్ది సమయానికే వైద్యం చేస్తుండగా అట్టి రోగి బ్రెయిన్ డెడ్ అయింది దాంతో అక్కడి డాక్టర్లు ఒక అరగంట ముందు తీసుకుని వస్తే పేషెంట్ కి ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపినారు. తరువాత బ్రెయిన్ డెడ్ అయిన సింధుజని తీసుకొని వచ్చి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించిగా, ఆమె చికిత్స పొందుతూ మరణించింది. డబ్బులకు కక్కుర్తికి పడకుండా మానవత దృక్పథంతోడ్రైవర్లు ఆలోచించాలని వారు హితవుపలికారు. ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, వైద్యశాఖ దృష్టిపెట్టాలని,ఆపదలో ఉన్న వారిని ఎవరు మోసం చేసిన కఠినంగా శిక్షించాలని బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్ డిమాండ్ చేశారు.

## నాణ్యత ప్రామాణాలు గాలికి

- నాసిరకం ఇసుకతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం
- క్యూరింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిసున్న కాంట్రాక్టర్లు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం..







అచ్చంపేట2024 ఏప్రిల్06 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా.... అచ్చంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో అంతర్గత మట్టి రోడ్ల ను సీసీరోడ్లుగా నిర్మాణం చేస్తున్నా ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని స్థానికంగా చంద్రవాగులో దొరికే ఇసుకను సీసీరోడ్డు నిర్మాణానికి వినియోగించారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో 5 లక్షల వ్యయంతో 52 సిసి రోడ్లు ఎలాంటి నాణ్యత లేకుండా వేశారని ఆయాగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మించిన సీసీ రోడ్లకు క్యూరింగ్ కావడానికి ఖచ్చితంగా 14రోజుల పాటు నీరు పట్టాలని నిబంధన ఉన్నా ఒకటి,రెండు రోజులు నీరు పట్టి తరువాత సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోలేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్క సీసీ రోడ్డుకు 16 ట్రిప్పుల ట్రాక్టర్ ల ఇసుక అనుమతులు ఇవ్వగా, కాంట్రాక్టర్లకు ఇచ్చినా ఆ ఇసుకను అచ్చంపేటలో ఇండ్లు నిర్మిస్తున్న యాజమానులకు అధిక ధరలకు అమ్ముకోని స్థానిక వాగులో దొరికే ఇసుకతో సీసీ రోడ్ల ను వేశారని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.నీరు సక్రమంగా పట్టకపోవడంతో సీసీ రోడ్లు పగులు వచ్చాయని అన్నారు. అలాగే పీట్ల శ్రీనివాసులు ఆరోపిస్తూ తమ ఇంటి ముందర నుండి ఇటివల సీసీ రోడ్డు వేశారని సక్రమంగా నీరు పట్టకపోవడంతో సీసీ రోడ్డుకు పగుళ్ళు వచ్చాయని నాసిరకం ఇసుక ఉపయోగించడం కూడా ఓ కారణమన్నారు. సంబంధిత అధికారులు సీసీ రోడ్డు ను వేసినప్పుడు కాని, తరువాత కాని రాలేదని కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహారించారని ఆరోపించారు. సీసీరోడ్లు వేసినా కాలిబాట వెంబడి మట్టి పోయకపోవడంతో వృద్ధులు, చిన్న పిల్లలు రోడ్డు పై నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటు ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోపించారు. నాసిరకం ఇసుక వాడినట్లు తేలితే కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు...పంచాయతి రాజ్ ఏఈఈ సందీప్ రెడ్డి. మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్లు స్తానికంగా దొరికే ఇసుకను వాడినట్లు రుజువైతే చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ ఏఈఈ సందీప్ రెడ్డి అన్నారు

## జై హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

కోరుట్ల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జై హనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు హనుమాన్ దీక్షలో భాగంగా శనివారం మంగళవారం నిర్వహించే అభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆంజనేయస్వామి మూలవిరాట్టుకు సింధూర లేపనం తమలపాకు పూజ నిర్వహించారు ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకం చేశారు అనంతరం హనుమాన్ దీక్ష పరులు సామూహిక చాలీసా దండకం పారాయణం చేశారు ఈకార్యక్రమంలో అర్చకులు జై హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు

## బిజెపి 44 వ ఆవిర్భావ దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించిన

**– అయిజ మండల బిజెపి నాయకులు**



అలంపూర్ ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): అయిజ పట్టణ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్నీ అయిజ మండల అధ్యక్షుడు నరసింహ శెట్టి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్మించడం జరిగింది. ఇందులో భాగంగా బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు నరసింహ శెట్టి, గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్నటువంటి, భారతీయ జనతాపార్టీలో కార్యకర్తగా వున్నందుకు మేము గర్విస్తున్నమని అన్నారు. నన్ను నా దేశాన్ని గర్వపడేలా చేస్తున్నటువంటి మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ, నా భారతీయ జనతాపార్టీ అని అన్నారు. ఈరోజు 44 ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఈరోజు 66వ పోలింగ్ భూత్ లలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేష్ యాదవ్, జిల్లా చేనేత సెల్ కో–కన్వీనర్ బండ శివన్న, అయిజ పట్టణ ఉపాధ్యాక్షులు లక్ష్మణ్ గౌడ్, 66 భూత్ అధ్యక్షులు గడి రఘు, ఇబ్రహీం, అయిజ పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షులు షరీఫ్, భీమేష్ మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతరకు బయలుదేరిన 3వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు



గద్వాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): శనివారం రోజు గద్వాల నుంచి హైదరాబాద్ తుక్కుగూడలో జరగబోయే జన జాతర కాంగ్రెస్ సభను విజయవంతం చేసేందుకు గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం తుక్కుగూడకు 3వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంబర్ నరసింహ అధర్వంలో బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నరసింహులు, శంకర్, ప్రవీణ్, నరేష్, పరశురాముడు, బజ్జి నరసింహ, కార్యకర్తలు భారీ బహిరంగ సభకు తరలివెళ్లడం జరిగింది.

## తుక్కుగూడ జన జాతరకు బయలుదేరిన 35వ వార్డ్ కాంగ్రెస్ కార్యకర్తలు



గద్వాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): శనివారం రోజు గద్వాల నుంచి హైదరాబాద్ తుక్కుగూడలో జరగబోయే జన జాతర కాంగ్రెస్ సభను విజయవంతం చేసేందుకు గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం తుక్కుగూడకు 35వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కుంటల రవి, అక్బర్ అధర్వంలో బయలుదేరారు. వార్డులోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు



ఖానాపురం ఏప్రిల్ 6 వుదయం ప్రతినిధి: మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన అంగోత్ మోహన్ నాయక్ రోజా వివాహ రిసెప్షన్ కు ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ హాజరై నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పోతురాజు కరుణాకర్, నాయకులు కత్తుల వెంకటేశ్వర్ రావు, తక్కలపల్లి కరుణాకర్ రావు, కో%శీ%డి రాము, రామగిరి రాజు, బోడ దేవేందర్ నాయక్, పొన్నాల ఎల్లన్న, బెల్లీ యాకస్వామి, జూకురీ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోడుపుగంటి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బీజేపీని ఓడించేందుకు కమ్యూనిస్టు శ్రేణులు సిద్ధం కావాలి

**– సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



కరీంనగర్, ఏప్రిల్06(వుదయం ప్రతినిధి): దేశంలో మతోన్మాద బీజేపీ ని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించేందుకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి బలపడాలంటే అన్ని స్థానాల్లో సీపీఐ ని కలుపుకొని పోయి కొన్ని పార్లమెంట్ స్థానాలు సీపీఐ కి కేటాయించాలని ఆ దిశగా కూటమి ప్రధాన భాగస్వామి కాంగ్రెస్ అడుగులు వేయాలని చాడ వెంకటరెడ్డి సూచించారు.శనివారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ.సీపీఐ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని కరీంనగర్,సిద్దిపేట,రాజన్న సిరిసిల్ల హనుమకొండ,జగిత్యాల జిల్లాల సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుల,ప్రజాసంఘాల ఆఫీస్ బేరర్స్ సమావేశం కరీంనగర్ గణేష్ నగర్ లోగల ఒక ప్రైవేటు హెూటల్ లో సిద్దిపేట సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశ సంపదను బడా పారిశ్రామిక వేత్తలకు,కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగినస్తూ ప్రభుత్వ రంగాలనై టెలికాం రంగం,రైల్వే రంగం,విమానయానం లాంటి అతిపెద్ద రంగాలతో పాటు ఇతర ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసినాడని, ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకుంటూ, భారత దేశ ప్రజాస్వామ్యాన్ని,పౌరుల హక్కులను,చట్టాలను మార్చివేసిన దుర్మార్గపు పరిపాలన బీజేపీ దని,ఆర్.ఎస్.ఎస్.కనుసన్నల్లో,హిందుత్వ ఏజండాతో పరిపాలన నడిపిస్తూ, మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి బీజేపీ అనేక కుట్రలు పన్నుతున్నదని, పదేళ్ల కాలంలో అనేకమంది దళిత మైనారిటీ,బడుగు బలహీన వర్గాలను, మేధావులను హతమార్చినట్లు అనేక ఆరోపణలు బీజేపీ ఎదుర్కొంటున్నదని చాడ ఆరోపించారు.అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసి కేంద్రంలో అధికారంలో ఉన్నామని భయభ్రాంతులకు గురిచేసి, మెజారిటీ స్థానాలు లేకపోయిన్నప్పటికీ అధికారం చేజిక్కుంచుకొని పెత్తనం చెలాయిస్తున్నదని,దేశ వ్యాప్తంగా అనేక మందిపై ఈడీ,ఐటీ,సీబీఐ దాడులు చేయిస్తున్నదని,ఏ ఒక్క బీజేపీ నాయకునిపై కూడా దాడులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.ఇలాంటి బిజెపి పరిపాలనను రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య,రాజ్యాంగ పరిరక్షణ కోసం,వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తుల ఏకీకరణ,బీజేపీ పరిపాలన అంతం కోసం ఏర్పడ్డ ఇండియా కూటమి పూర్తి స్థాయిలో బలపడాలంటే సీపీఐ కి తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సీపీఐ కి బలమున్న చోటా కొన్ని పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని, పార్లమెంటులో వామపక్ష సభ్యులు ఉంటేనే ప్రజల గొంతుకై వినిపిస్తారని ప్రజాస్వామ్య,రాజ్యాంగ రక్షణ కై పనిచేస్తారని చాడ వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో సీపీఐ అవగాహన చేసుకుని ఎన్నికల్లో కలిసి పనిచేసిన సందర్భంగా మంచి ఫలితాలు వచ్చాయని, తెలంగాణ లో గతంలో కరీంనగర్,నల్లగొండ, ఖమ్మం లాంటి ప్రాంతాల్లో పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన చరిత్ర సిపిఐ కి ఉన్నదని,అందుకే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా సీపీఐ కి బలం ఉన్నచోట అవకాశం ఇవ్వాలని, పార్టీ జాతీయ నాయకత్వానికి తెలియజేయడం జరిగిందని, ఎన్నికల్లో జాతీయ పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్రంలో కలిసి పనిచేయడానికి సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని చాడ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ కరీంనగర్ సిద్దిపేట హనుమకొండ, రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్,కర్రె భిక్షపతి, గుంటి వేణు,వెన్న సురేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,గడిపె మల్లేష్,ఆదరి శ్రీనివాస్,భారత జాతీయ మహిళా సమాఖ్య కరీంనగర్,సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు కిన్నెర మల్లవ్వ, గూడ పద్మ లతోపాటు కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గ పరిధిలోని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,ప్రజాసంఘాల ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# కాళ్ళు మొక్కి పదవులు నీలాగా తెచ్చుకోలేదు ప్రజా బలం చూసి నాకు పదవులు వచ్చాయి

**– నన్ను విమర్శించే నైతిక హక్కు నీకు లేదు కత్తెరశాల విద్యాసాగర్ జాగ్రత్తగా మాట్లాడు**

**– మీడియా సమావేశంలో డోర్నకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం ఫైర్**

మహబూబాబాద్ డోర్నకల్ /వుదయం ప్రతినిధి: డోర్నకల్ పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం విలేకరుల సమావేశ ఏర్పాటు చేశారు కత్తలశాల విద్యాసాగర్ చేసిన ఆరోపలపై కౌంటర్ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గత 25సంవత్సరాలుగా ప్రజా సేవలో ప్రజా ఆమోదం తో పదవులు చేపట్టిన ..ప్యారచుట్ లీడర్ లాగా, పొర్లి పొర్లి దండాలు పెట్టి,నీ లాగా పదవులు తెచ్చుకోలేదు , పదివి వ్యామోహంతో రాజకీయాలలో లేను..టీడీపీ పార్టీలో ఉన్నపుడు అతి చిన్న వయసులోనే డోర్నకల్ ప్రజల ఆశిసులతో సర్పంచ్ గా ఎన్నిక అయ్యాను, మరొక్కసారి సర్పంచ్ గా పోటీ చేయాల్సి వచ్చినప్పుడు పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగింది..తర్వాత రాజకీయా సమీకరణాలు మారుతున్న నేపథ్యంలో గౌరవ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి నా బల బలాలను చూసి నా సతీమణికి జెడ్పీటీసీ గా అవకాశం కల్పించారు..అదే సమయంలో నాకు రాష్ట్రంలో ని కీలక నాయకుడి ద్వార ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నుండి టీఆర్ఎస్ పార్టీలోకి వస్తే ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ పదవి,40 లక్షల రూపాయలు షిఫ్ట్ కార్ బహుమతి ఇస్తానని ఆశ చూపిన నేను లొంగకుండా రెడ్యానాయక్ విదేయుడిగా మెలిగాను.. 25సంవత్సరాల రాజకీయా జీవితంలో కమిషన్ల కోసం కకుర్తి పడలే.. ప్రజలకు అన్నీ తెలుసు.కాంట్రాక్టర్ అనేది నా వృత్తి.. అది అక్రమ వ్యాపారమో, మత్తు పదార్థాల వ్యాపారమో కాదు.. అది కూడ ప్రజాసేవలో ఒక భాగమే నేను పార్టీ మారడానికి ముఖ్య కారణం కింద స్థాయి నాయకులూ, కార్యకర్తలు చెప్పేది పార్టీ పెద్దలు గ్రహించకపోవడం, ప్రజల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల అనిశ్చితి నెలకొనడం, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వారు కోరుకున్న పాలన దిశ గా అడుగులు వెస్తదని ఆశించి చేరినాం



తప్ప స్వలాభం కోసం చేరలేదు ని లాగా పుట్టినరోజుకి కేకులు, ఇచ్చి వంగి వంగి కాళ్ళు మొక్కి బతిమిలాడి పదవులు తెచ్చుకోలేదని నన్ను విమర్శించేటప్పుడు విద్యాసాగర్ జాగ్రత్తగా మాట్లాడు నన్ను విమర్శించే ముందు విచక్షణ కోల్పోకుండా, నిన్ను ఎవరూ పట్టించుకొట్లే అనీ మీడియా ముందు నేను ఒకడిని ఉన్నాను అని గుర్తు చేయడానికి మాత్రమే నీ విమర్శలు తప్ప ఉపయోగకరమైన వి కావు.. నువ్వు ప్రజాబలం లేని వ్యక్తిని అని తీవ్ర స్థాయిలో విమర్శించారు..

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు

**– జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

గద్వాల ఏప్రిల్ 6 (వుదయం ప్రతినిధి): జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి ప్రస్తుత పరిస్థితిలో త్రాగునీటి సరఫరా అంశంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత వారం జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల పట్ల చేపట్టిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వచ్చే రెండు నెలల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు అందరూ ప్రతిరోజు నాలుగు గ్రామాలను సందర్శించి ఎల్లో జోన్, ఆరెంజ్ జోన్ వివరాలను అందజేయలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గ్రామాలలో ప్రత్యమ్నయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతి పంపులు బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని



నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని వచ్చే రెండు నెలలు ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు తరతకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, జెడ్పి సీఈవో కాంతమ్మ, డిఆర్డిఓ నర్సింగరావు, డిపిఓ వెంకట్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ డీఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పీర్జాదిగూడ రామకృష్ణ నగర్ కాలనీ దోమల బెడద

**– రోగాలబారిన పడుతున్న ప్రజలు..పట్టించుకోనీ నాదుడే లేడు**

**– నేషనల్ కన్స్యూమర్ రైట్స్ వైస్ చైర్మన్ వి. సునీత గౌడ్**

హైదరాబాద్ ఏప్రిల్ 6:ఉప్పల్ పీర్జాదిగూడ మునిసిపల్ పరిధి లోని రామకృష్ణ నగర్ కాలనీలో గత కొన్ని నెలలుగా అసాధారణ రీతిలో దోమల బెడద తో ప్రజలు ఇబ్బందులకు గురి కావడమే రోగాలబారిన పడుతున్నారని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ వైస్ చైర్మన్ వి. సునీత గౌడ్ పేర్కొన్నారు. రామకృష్ణ నగర్ కాలనీలో గత కొన్ని నెలలుగా అసాధారణంగా అధిక సంఖ్యలో దోమలు రావడంతో లక్షలాది మంది నివాసితులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.రుతుపవన నెలల ముందు దోమలు ఒక సాధారణ దృగ్విషయం అయితే, వాటి సాంద్రత అసాధారణంగా పెరగడం వల్ల చాలా మంది పౌరులు మలేరియా, డెంగ్యూ మరియు చికున్‌గున్యా వంటి వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి ఆందోళన చెందుతున్నారు. పేరుకే పీర్జాదిగూడ ఉత్తమ మునిసిపాలిటి అని పేర్కొనడం తప్పఅది మొత్తం దోమల మునిసిపలిటిగా మారిందని విమర్శించారు. దోమల నివారణ కోసం మునిసిపల్ అధికారులకు,మునిసిపల్ మేయర్, స్థానిక కార్పొరేటర్, ఎంఎల్ఏలకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకొనే పాపాన పోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. దోమలనివారణ కోసం ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవ్వాలని సునీతా గౌడ్ విజ్ఞప్తి చేసారు.

## జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ కు భారీ షాక్

**– బీజేపీలో చేరిన మొగుడంపల్లి జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి**

**– బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం**

**– కాంగ్రెస్ ది ప్రజావ్యతిరేక పాలన**

**– బీజేపీ ఎంపీ అభ్యర్థి బి బి పాటిల్**



సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక (ఏప్రిల్ 6) జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి మొగుడం పల్లి సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ తో కలసి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి ఎంపీ బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. దీంతో మొగుడంపల్లిలో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. శనివారం హైదరాబాద్ లో బీజేపీ నాయకులు ఉమాకాంత్ పాటిల్ , గోవర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి లో చేరారు. బీబీ పాటిల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. దేశంలో మోడీ వేవ్ నడుస్తుందని, మూడోసారి ప్రధానిగా మోడీ అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను అవలంభిస్తోందని, దేశంలో, తెలంగాణ లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు. జహీరాబాద్ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేసి మోడీకి బహుమతిగా ఇద్దామని తెలిపారు. జహీరాబాద్ లో బిజెపి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జగదీశ్వర్ పటేల్, తదితరులు ఉన్నారు.

## నంద్యాల లో అరుదైన శస్త్ర చికిత్స

నంద్యాల, ఏప్రిల్ 6(ఎ.ఎం.ఎస్): నంద్యాల మధుమణి నర్సింగ్ హెూమ్ లో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. ముద్దనూరు థర్మల్ పవర్ ప్లాంట్ కు చెందిన 14 సంవత్సరాల వెంకట మనోజ్ పుట్టుకతోనే ఎముకలను కొరికి తినేసే కన్జనిటల్ కొలిస్టియటోమా అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడు. లక్షల్లో ఒకరికి వచ్చే ఈ అరుదైన జబ్బుకు డాక్టర్ మధుసూదన్ రావు సారథ్యంలో డాక్టర్ మణిదీప్, డాక్టర్ రోహిత్ లతో కలిసి నాలుగు గంటల పాటు ఆపరేషన్ ను విజయవంతంగా చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి గడువు పొడగింపు

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 6(ఎ.ఎం.ఎస్): ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్నందుకు ఈనెల 27వ తేదీ వరకు అవకాశం ఉందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బేగం తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష తెలుగు, ఆంగ్లంలో ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ప్రవేశ పరీక్షకు సూచించిన సమయానికి రావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి లో చేరిన టిడిపి, సిపిఎం నాయకులు



పాడేరు, ఏప్రిల్ 6(ఎ.ఎం.ఎస్): అల్లూరి జిల్లా డుంబ్రిగుడ లో టిడిపి, సిపిఎం పార్టీ ముఖ్య నాయకులు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అకర్షితులై అరకు పార్లమెంటు సభ్యులు గుమ్మ తనూజారాణి ఆద్వర్యంలో శనివారం వైసిపి పార్టీలో చేరారు. పార్టీ కండువాలు వేసి సాదరంగా వైసిపి పార్టీలోకి ఆమె ఆహ్వానించారు. అనేక కుటుంబాలు వైసిపి పార్టీలో చేరడం సంతోషంగా ఉందని ప్రతి కార్యకర్తకు తదితరులకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.

## భూమా సమక్షంలో 20 కుటుంబాల చేరిక

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 6(ఎ.ఎం.ఎస్): ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రిలో పలు కుటుంబాలు టీడీపీ యువనేత జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఉదయం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన భూమాకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైసీపీ క్రియాశీల కార్యకర్తలు ఫయాజ్, షరీఫ్, ఆరీఫ్, సాబీర్, రఫీ, వారి అనుచరులు మొత్తం 20 కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి భూమ జగత్ పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎండదెబ్బ (వడదెబ్బ) తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...

## - జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్

జగిత్యాల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) కొద్ది రోజులుగా ఎండలు మండిపోతున్నాయి ఇలాంటి సమయంలో బయటకు వెళ్తే వడదెబ్బ తగలడం ఖాయం ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుంది శరీర ఉష్ణో గ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బకు గురవుతారనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుప్పాల శ్రీధర్ తెలిపారు ఎండదెబ్బ (వడదెబ్బ) అంటే పరిసరాల్లో ఎక్కువ ఉష్ణోగ్రత వల్ల శరీరంలోని వేడిని నియంత్రించే విధానం (%ష్ట్రవతీ-ఎశీతీవస్త్రబశ్రీఖ్ఱశీఅ%) విఫలమవడం శరీరంలో వేడిని చల్లబరచడానికి చెమటపట్టే క్రమంలో కొన్నిసార్లు రక్తంలో ద్రవం ఎక్కువగా ఆవిరైపోతుంది అప్పుడు శరీరంలో ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ పని చేయక చెమట పట్టడం కూడా ఆగిపోయి శరీర ఉష్ణోగ్రత బాగా పెరిగిపోతుంది కొన్ని సందర్భాల్లో శరీర ఉష్ణోగ్రత 106 డిగ్రీలు కూడా దాటవచ్చు ఆ సమయంలో శరీరం ముట్టుకుంటే కాలుతూ ఉంటుంది చర్మం పొడిబారుతుంది నీరు రక్తం పరిమాణం తగ్గడం వల్ల రక్తపోటు కూడా పడిపోతుంది కళ్లు మసకబారుతాయి వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువ వడ దెబ్బ తగిలితే బాధితుడిని వెంటనే చల్లని ప్రదేశానికి చేర్చిప్రథమ చికిత్స అనంతరం దగ్గర్లోని ఆస్పత్రికి తరలించాలనీ సూచించారు వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి జారుకుంటారని శరీరంలోని రక్త నాళాలు కుంచించుకుపోవడం వల్ల శరీరంలోని ప్రదాన అవయవాలు కిడ్నీలు లివర్ వంటివి దెబ్బతింటాయి వడదెబ్బ యాక్సిడెంట్ లాంటిది అనుకోకుండా సంభవిస్తుందని తెలిపారు చల్లని నీళ్లు తాగుతూ (ఫ్రిజ్ వాటర్ కాదు) శరీరాన్ని సమతులంగా ఉంచుకోవటం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చు చాలామంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారు అయితే ఇంట్లో కూర్చున్నవారు కూడా వడదెబ్బకు గురయ్యే అవకాశాలూ ఉన్నాయని ఇంట్లో ఉన్నా కుడా వేడి గాలులకు గురైతే ఉక్కపోత ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది శరీర ఉష్ణోగ్రతలు 104, 106 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తించాలి

### ఎవరిపై ఎక్కువ ప్రభావం ?

60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు చిన్నారులు క్రీడాకారులు గర్భిణీలు బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది దీర్ఘకాలిక వ్యాధులు స్థూలకాయులు మద్యం ఎక్కువగా తాగేవాళ్లు అతిగా ఔషదాలు తీసుకొనేవారు సైతం జాగ్రత్తగా ఉండాలి వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు కార్మికులు ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు

### వడదెబ్బ లక్షణాలు:

శరీరంలో నీటి శాతం లోపిస్తుంది శరీరం అదుపుతప్పుతుంది నీరసంగా అనిపిస్తుంది కొందరికి కాళ్లు లాగుతాయి తలనొప్పి వస్తుంది శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతుంది శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది జ్వరం ఏర్పడుతుంది వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు విరేచనాల ఏర్పడతాయి దాహం ఎక్కువగా ఉంటుంది తల తిరగడం మతి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి గుండె లయ తప్పుతుంది మెదడు కూడా సమతుల్యత తప్పుతుంది ఈ పరిస్థితిని తట్టుకోలేక పోతే మరణాలు కుడా సంభవిస్తాయి

### పాటించ వలసిన జాగ్రత్తలు :

వడదెబ్బకు గురైనపుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే ప్రయత్నం చేయాలి వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసుకెళ్లాలి చల్లటి నీళ్ళు చల్లడం ఫ్యాను గాలి ధారాళంగా తగలనీయాలి దుస్తులను వదులుగా చేసి తడిగుడ్డ తో ఒళ్ళంతా తుడవాలి రోగికి తగినంత గాలి ఆడేటట్లు చేయాలి రోగి చుట్టూ గుమిగూడకూడదు వడదెబ్బ తగిలిన తర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు విశ్రాంతి తీసుకోవాలి వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి వైద్యుడి సలహాలు తీసుకోవాలి వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్? పెట్టుకోవాలి గొడుగు తీసుకెళ్లాలి రోజుకు ఐదు ఆరు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి ఉప్పు కలిపిన ద్రవాలు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి వదులైన కాటన్ దుస్తులు ధరించాలి నూనె పదార్థాల వాడకం తగ్గించాలి వేసవిలో శీతల పానీయాలు అంత మంచివి కాదు వాటికి బదులు కొబ్బరి బోండాం మజ్జిగ తాగడం చాలా వరకు మంచిది వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది కాబట్టి బయటకు వెళ్లేప్పుడు తప్పకుండా కూలింగ్ అద్దాలు పెట్టుకోవాలి బయటకు వెళ్లేప్పుడు తప్పకుండా నీళ్ల బాటిల్ లేదా ఓఆర్ఎస్ వెంట తీసుకెళ్లండి అత్యవసరం అయితే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో తిరగకూడదు ఈ చిట్కాలు పాటిస్తే వడదెబ్బ నుంచి సురక్షితం ఈ వేసవిలో కీరదోస ముక్కల్ని ఎక్కువగా తినడండి దీనివల్ల శరీరానికి నీటితోపాటు పోషకాలు కూడా అందుతాయి మలబద్ధక సమస్య కూడా తగ్గుతుందిశరీరంలో నీటి శాతాన్ని పెంచే పుచ్చకాయ కొబ్బరినీళు తాగాలి%ఎ%జీలకర్ర దోరగా వేయించి పొడిచేయండి అర స్పూన్ పొడిని గ్లాసు నిమ్మరసంలో కలిపి ఉప్పు పంచదార వేసుకొని తాగితే శరీరానికి బోలెడంత ఎనర్జీ వస్తుంది వేసవి కాలంలో సలాడ్స్ తాజా కాయగూరలు ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుంది మీ ఇంటికి ఎవరైనా వస్తే వారికి కూల్ డ్రింక్స్ కు బదులు మజ్జిగ నిమ్మరసం లేదా చల్లని మంచి నీళ్లు ఇచ్చి వారి సేద తీర్చండి

### ఎండ వేళలో కనీస జాగ్రత్తలు పాటించండి:

ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా గర్భిణులు వృద్ధులు చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం వీరు ఎండ వేడిమికి తొందరగా ప్రభావితం అయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా వుంటాయి కాబట్టి సాధ్యమైనంత వరకు మే నెల చివరి వరకు లేదా ఎండ తీవ్రత తగ్గేంత వరకు వీరు జాగ్రత్తగా వుండడం చాలా అవసరం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు బయటకు వెళ్లే ముందు ఖద్దరు బట్టలు వేసుకోవడం వదులుగాదుస్తులు ధరించడం తలకు రుమాలు చుట్టుకోవడం వల్ల ఎండ తీవ్రతను కొంత వరకు నివారించే అవకాశం వుందని చలువ కళ్లద్దాలు ధరించడం జంక్ ఫుడ్ కు దూరంగా వుండడం కూడా అవసరం అయన తెలిపారు ఎండ తీవ్రతతో శరీరంలో నీటి శాతం తగ్గడానికి అవకాశం ఎక్కువగా వున్నందున నీరు ఎక్కువగా తీసుకోవడం ఉత్తమమని ఆయన తెలిపారు కావున నీరుతో పాటుగా పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన సూచించారు

### ప్రతి ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ పాకెట్లు:

జిల్లాలోని ప్రతి సబ్ సెంటర్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటుగా పల్లె పట్టణ దవఖానాల్లో సిబ్బంది వైద్య సిబ్బంది అందుబాటులో వుంటారు వారిని అప్రమత్తం చేయడం జరిగింది అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలలో ఉపాది హామీ పని చేసే చోట కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకుంటున్నాం అవసరం వున్న వారు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సంబందిత సమీప కేంద్రాలలో ఉచితంగా పొందాలని అయన సూచించారు అంతేకాకుండా అత్యవసర సమయంలో 108 సేవలు కూడా అందుబాటులో వుంటాయని అయన తెలిపారు వడదెబ్బకు గురి అయిన వారు లేదా వడదెబ్బ తగిలిన వారిని గుర్తించిన వారు వెంటనే 108 కు సమాచారం అందించాలని ఆయన కోరారు వేసవి దృష్ట్యా వైద్య సిబ్బంది పూర్తి స్థాయిలో తమ సేవల్ని అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు

### వైద్యసిబ్బంది సిద్ధం :

ప్రతిరోజు వైద్య సిబ్బంది అందుబాటులో వుంటారని జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ తెలిపారు అన్ని సౌకర్యాలు ప్రతి వైద్య కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని అయన తెలిపారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం..



కొండపాక/వుదయం: భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్ మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి లో బీజేపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బీహార్ వాజ్ పెయ్ ,లాల్ కృష్ణ ,అధ్వని లచే 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ని స్థాపించబడిందన్నారు.

బీజేపీ ప్రస్తుతం భారతీయులు ఇష్టపడే పార్టీగా మారిందని కొనియాడారు. ప్రజలు మరోసారి కాషాయ పార్టీకి పట్టం కడతారని దీమా వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా ప్రజల మన్ననలను పొందిన పార్టీగా అవతరించిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెన్నెల నరసింహారెడ్డి, శిఖ ఆంజనేయులు, బూరుగు మహేందర్, చిన్న నితిన్, శిఖ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు...

## - వయోవృద్ధుల మహిళా చట్టాలు ఓటింగ్ అవగాహనపై సదస్సు...



జగిత్యాల ఏప్రిల్ 06 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ల జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో 85 ఏళ్ల వృద్ధులకు ఇంటి నుంచే ఓటు సౌకర్యం పై వయోవృద్ధుల రక్షణ పోషణ సంక్షేమ చట్టం పై వయోధికులకు సఖి మహిళా చట్టాలపై వక్తలు అవగాహన కల్పించారు శనివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమాల్లో సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ జన్మదిన వేడుకల్లో 20 మంది నిరుపేద వయోధికులకు పాదరక్షలు గొడుగులు హరి ఆశోక్ కుమార్ అందజేశారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పిల్లల నిరాదరణ కు వేధింపులకు గురవుతున్న తల్లిదండ్రులైన వయోవృద్ధులకు కొడుకులు కొడళ్లకు సీనియర్ సిటీజేన్స్ మహిళా ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు సఖి సేవలపై సఖి సీఈఓ జాన్సన్ అవగాహన కల్పించారు కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా సూచనల మేరకు వయోధికులకుఅండగా ఉంటూ ఆర్డీవోలకు వారి సమస్యల పరిష్కారం కు కేసులు దాఖలు జేస్తూ వారి సంక్షేమంకు కృషి చేస్తున్న సీనియర్ సిటీజేన్స్ జిల్లా డివిజన్ మండల,గ్రామాల ప్రతినిధులను సన్మానించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,ప్రధాన కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫిసర్ తఫజుల్ హుస్సేన్ సీనియర్ సిటీజేన్స్ గౌరవ సలహాదారు జీఆర్ దేశాయ్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కౌన్సెలింగ్ అధికారులు పిసి హన్మంత్ రెడ్డి పబ్బా శివానందం ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ కళాశ్రీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు గుండేటి రాజు బొమ్మేన అధ్యక్షులు అల్లూరి బాపు రెడ్డి జిల్లా టీబీసీ జేఏసీ జిల్లా కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్ మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి మహిళా జిల్లా కార్యదర్శి గంగం జలజ బక్కశెట్టి లక్ష్మీ మదురమ్మ వివిధ సంఘాల నాయకులు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్ జర్నలిస్టు శ్రీశైలం సింగం గంగాధర్ కండ్లే గంగాదర్ దుబ్బేశం మారిశెట్టి ఆశోక్ ఎండి ఎక్బాల్ సయ్యద్ యూసుఫ్ యాకూబ్ హుస్సేన్ సీనియర్ సిటీజేన్స్ పెన్షనర్స్ టీఎన్జీఓ టీ రెవెన్యూ వివిద సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి పై సమీక్ష సమావేశం



లక్సటిపేట ఏప్రిల్ 6: (వుదయం విలేఖరి): లక్షెట్టిపేట్ మండల ప్రత్యేక అధికారి శ్రీమతి. కల్పన మేడం జిల్లా వ్యవసాయాధికారి గారు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ, ఎంపీఓ గార్ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయితీ కార్యదర్శులతో త్రాగునీటి సమస్యలపై, మరియు రాబోవు కాలం లో నీటి ఎద్దడి ఏర్పడితే దాన్ని ఎదుర్కోవడానికి ప్రణాళిక ఏర్పాటుచేయటం గూర్చి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అదే విధంగా, ఎండలు తీవ్రముగా ముదురుతున్న కారణముగా ఎలా చర్యలు ముందు జాగ్రత్తగా చేపట్టాలో వాటి గూర్చి ,నీటి ఎద్దడి వున్న గ్రామ పంచాయతీలను గుర్తించి తదనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి అని చెప్పడం జరిగింది . పరిసర ప్రాంతాల్లో మంచి నీటి బావులను, వ్యవసాయ బావులను, పంపు సెట్లను , వాటర్ ట్యాంక్ లను సరియిన మోతాదులో గుర్తించి యుద్ధ ప్రాతిపదికగా పూర్తి స్థాయిలో చేసుకునే భాధ్యత గ్రామ పంచాయతీదే అని చెప్పడం జరిగింది.

అలాగే, ప్రతి గ్రామ పంచాయతీలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని , ఎలాంటి అవాంచనీయ సంఘటనలు దారితీయకుండ సకాలములో చర్యలు తీసుకోవాలని అలాగే ఉపాధి హామీ పథకంలో పని ప్రదేశంలో ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి తెలియజేయడం జరిగింది. ఈయొక్క సమీక్ష సమావేశం లో వివిధ గ్రామపంచాయితీ ల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రబింద్రా లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



ముథోల్, ఏప్రిల్6 (వుదయం ప్రతినిధి): ముథోల్ మండల కేంద్రంలోని రబింద్రా ప్లే స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంశ పత్రాలు, మెడల్స్ ర్యంకర్లకు బహుమతులు అందజేశారు. కిండర్ గార్డెన్ నుండి మొదటి కక్ష్యలోకి వెళ్తున్న విద్యార్థులకు శుభం పలికారు. హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రతాప్, ప్లే స్కూల్ ఇంచార్జి హేమలత విద్యార్థులను అభినందించారు.

# సోయాబీన్ ఉత్పత్తులపై శిక్షణ



ముథోల్:06ఏప్రిల్(వుదయం ప్రతినిధి): సోయాబీన్ ఉప ఉత్పత్తులపై శనివారం మండలంలోని ముద్గల్ గ్రామపంచాయతీలో మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ రవి మాట్లాడుతూ సోయాబీన్ ఉప ఉత్పత్తులపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని మహిళలకు అ - సెంచర్ ఈ.డి.ఐ.ఐ వారి ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగిందన్నారు. మహిళల్లో స్వీయ వ్యవస్థాపక నైపుణ్యాలతో పాటుఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమా న్ని మహిళలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబారి గణపతి, మహిళలు పాల్గొ న్నారు

# జెసిబి ఓనర్లకు కౌన్సిలింగ్

## - ఎస్సై అరుణ్ కుమార్



చెన్నరావుపెట. (వుదయం ప్రతినిధి ) ఏప్రిల్ 6: ఈరోజు చెన్నరావుపేట ఎస్సై గూడా అరుణ్ కుమార్ ,మండలానికి సంబంధించిన జెసిబి ఓనర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేయడం జరిగింది, చట్ట పరంగా రెవెన్యూ వారి అనుమతి పొంది దాని ప్రకారం పని చేసుకోవాలి అని హెచ్చరించడం జరిగింది.

# మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు



ముథోల్:06ఏప్రిల్(వుదయం ప్రతినిధి): రైతులు పండించిన వరి పంట ధాన్యానికి మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పీఏసీఎస్ సీఈఓ సాయరెడ్డి అన్నారు శనివారం మండలంలోని ఎడ్ బిడ్ ,చింతకుంట,రువ్వి, బ్రహ్మ న్ గావ్,ఆష్ట,విట్టోలి,కారేగామ్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ఏ గ్రేడ్ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ రకం వరి ధాన్యానికి రూ.2183 మద్దతు ధరను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది నాగభూషన్, రైతులు తదితరులున్నారు.

# ఈద్గా మైదానం పరిశీలించిన ఇంచార్జి ఈవో

ముథోల్:06ఏప్రిల్(వుదయం ప్రతినిధి): రంజాన్ పండుగ నేపథ్యంలో మండల కేంద్రమైన ముథోల్ లోని ఈద్గా మైదానాన్ని శనివారం గ్రామపంచా యతీ ఇంఛార్జి ఈవో అనూష పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిచే ఈద్గా ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఈద్గా మైదానంకు వచ్చే ముస్లింల సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశామన్నారు

# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ముథోల్:06ఏప్రిల్(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని అష్ట,ఎడ్ బిడ్ గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని కార్యకర్తలు ముందుగా బీజేపీ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఏ ఉద్దేశంతో పార్టీని స్థాపించారో ఆయన ఆశయాలకు అనుగుణంగానే నేడు భారత ప్రధాని నేరంద్రమోడీ ముందుకు తీసుకెళ్లు తున్నట్లు పేర్కొన్నారు. దేశం కోసం ధర్మ కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ కృషి చేస్తున్నట్లు వివరించారు. దీంతో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ పిలుపుమేరకు టిఫిన్ బైటక్ కార్యక్రమంలో కార్యకర్త లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టేపురం మోహన్ రెడ్డి,లోలం మురళి, బిజ్జూర్ సాయి రెడ్డి, సురుగుల రమేష్, రాజు,గంగా ధర్, మాజీ సర్పంచులు నిమ్మ పోతన్న, స్వర్ణలతా దత్తాత్రి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తలకోన ప్రాజెక్టు సాదన కోసం గ్రామాల్లో కర పత్రాలు పంపిణీ



తిరుపతి జిల్లా, చంద్రగిరి యర్రవారిపాళెం,ఏప్రిల్ 06(వుదయం ప్రతినిధి): తలకోన కొండల్లో నుంచి వచ్చే వర్షపు నీరుని తమ ప్రాంతంలోని చెరువుల అన్నింటికీ సప్లై చానల్స్ ద్వారా నీటిని మళ్ళించాలని తలకోన నీటి సాధన కమిటీ ఆధ్వర్యంలో పోరాడుతున్న నేపథ్యంలో నెరబైలు పంచాయితీ మాజీసర్పంచ్ కోటిరెడ్డి(చంద్రారెడ్డి )ని,గ్రామాల్లో రైతులతో తలకోన నీటి సాధన కమిటీ అధ్యక్షుడు మారేళ్ల శ్రీనివాసులు కలసి కర పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షమే ఆధారంగా జీవిస్తున్న ఈ ప్రాంత ప్రజలకు తలకోన కొండల్లో నుంచి వచ్చే వర్షపు నీరే ఆధారమని గత కొన్ని సంవత్సరాలుగా తలకోన నీటి సాధన కమిటీ ఆధ్వర్యంలో పోరాడుతున్న ప్రభుత్వాలు, పాలకులు పెడచెవిన పెడుతున్నారని ఈ ఎన్నికలవేళలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని గ్రామ గ్రామాన తలకోన నీళ్లకై ప్రశ్నించాలని కోరారు. సంఘం గౌరవాద్యక్షులు కె.కుమార్ రెడ్డి మాట్లాడుతూ తలకోన నీటి సాధన కమిటీ చెబుతున్న విధంగా చెరువులన్నిటిని పటిష్టపరిచి దిగువనున్న అన్ని చెరువులకు సప్లై ఛానల్ ఏర్పాటు చేయగలిగితే యర్రావారి పాళెం, చిన్నగొట్టిగల్లు రొంపిచెర్ల మండలాల్లోని 764 చెరువులకు నీరు అందుతుందని ఇంత గొప్ప అవకాశాన్ని ప్రజలకు అందించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.అంజయ్య, పాటూరి రెడ్డప్ప లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వ్యవసాయమే జీవనాధారంగా బ్రతికేటువంటి కుటుంబాలకు నీటి సౌకర్యం లేక వలస వెళుతూ ఛిద్రమైన జీవితాలను అనుభవిస్తున్నారని అందుకోసమే ఈ మూడు మండలాల్లోని ప్రజలు చైతన్య మవ్వాలని ఖచ్చితంగా తలకోన నీటి సాధన కమిటీ చెబుతున్నటువంటి విధంగా ప్రాజెక్టును చేపట్టాలని ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.రెడ్డి ప్రసాద్ ,చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు